హర హర శంకర ఓం జయ జయ శంకర








శ్రీ-వేదవ్యాసాయ నమః

శ్రీమద్-ఆద్య-శంకర-భగవత్పాద-పరంపరాగత-
మూలామ్నాయ-సర్వజ్ఞ-పీఠమ్
శ్రీ-కాంచీ-కామకోటి-పీఠమ్
జగద్గురు-శ్రీ-శంకరాచార్య-స్వామి-శ్రీమఠ-సంస్థానమ్

# సూర్య-అర్ఘ్య-ప్రదానమ్

## స్త్రీలు సూర్యునికి అర్ఘ్యమిచ్చే విధానము

స్నానము చేసి శుద్ధమైన వస్త్రములు తిలకమును ధరించి తీర్థ పాత్రములో శుద్ధమైన నీళ్ళు తీసుకుని **ప్రతి రోజు మూడు సార్లు** ఆచరించవలెను.

ఉదయము **తూర్పు** దిశగాను సాయంత్రము **పశ్చిమ** దిశగాను చేయవలెను. మధ్యాహ్నానికి మిట్ట మధ్యాహ్నం వరకు తూర్పు చూసి, దాటితే పడమర చూసియు చేయవలెను.

మొదటి శ్లోకముతో ప్రార్థన చేయవలెను. రెండవ శ్లోకమును ముమ్మారులు చెప్పి ఒక్కొక్క సారికి అర్ఘ్యము విడువవలెను.

**అర్ఘ్యము** అనబడునది రెండు చేతులు చేర్చి అరచేతిని పైకెత్తి దాంట్లో నీళ్ళు తీసి భక్తితో విడుచేది.

### చేయ దగినది మరియు చేయరానివి

నది మొదలగు జలాశయాలలో లేక శుద్ధమైన స్థలములో అర్ఘ్యము విడువవలెను. సౌకర్యము లేనిచో ఒక పళ్ళెములో విడిచిన పిమ్మట శుద్ధమైన స్థలములో విడువవచ్చును.

విడిచిన అర్ఘ్య నీళ్ళు మురికి నీళ్ళతో చేరకూడదు. పాదాలమీద పడరాదు. కాళ్ళు పడే చోట పడినచో గుడ్డలతో తుడవవలసినది.

వేద-ధర్మ-శాస్త్ర-పరిపాలన-సభా
9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

ఇందులకు మాత్రమే కాకుండా ఎటువంటి అనుష్ఠానానికైనా రాగి, ఇత్తడి ఇటువంటి సాంప్రదాయిక పాత్రలు మాత్రమే ఉపయోగించవలెను. స్టీలు పాత్రలు ఉపయోగించరాదు.

ఆశౌచములు ఏర్పడినచో సూర్యుని మనస్సులో ప్రార్థించవచ్చును. కాని చేయవలసినవి ఆశౌచము తొలిగిన తర్వాతే చేయవలను.

## శ్లోకముల అర్థం

**ప్రార్థన**: హే సూర్యుడా రమ్ము! నీవు సహస్రకిరణములతో కూడిన తేజోమయుడువి, ప్రపంచ అధిపతుడివి. పగటిని రూపొందించువాడా! నా భక్తికి కరుణజూపి నా అర్ఘ్యాన్ని స్వీకరించు.

**అర్ఘ్యం**: అనేక కిరణములతో కూడి ప్రకాశించే పరబ్రహ్మస్వరూప! నీ తేజస్సు అన్ని చోట వ్యాపించుచున్నది. నీవే ప్రపంచ సృష్టికర్తవి, శుద్ధాత్మడవు, లోకవ్యవహారములకు సాక్షివి, లోకజనుల కర్మఫలములను ఇచ్చేవాడవు, అటువంటి నీకు వందనములు.

## ॥ప్రార్థనా॥

ఏహి సూర్య సహస్రాంశో తేజోరాశే జగత్పతే।
అనుకంపయ మాం భక్త్యా గృహాణార్ఘ్యం దివాకర॥

## ॥అర్ఘ్య-ప్రదానమ్॥

నమో వివస్వతే బ్రహ్మన్ భాస్వతే విష్ణుతేజసే।
జగత్సవిత్రే శుచయే సవిత్రే ఫలదాయినే॥
(ఏవం త్రిః)